పల్లెలు అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ తోనే సాధ్యం

జడ్చర్ల ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మారెడ్డి,

మహబూబ్ నగర్ జిల్లా (వాయిస్ టుడే) జడ్చర్ల నియోజకవర్గం నవాబుపేట్ మండలం గురుకుంట గ్రామం లో మాట్లాడుతున్న జడ్చర్ల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ లక్ష్మారెడ్డి, మండలంలోని వివిధ గ్రామాలను సందర్శించి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 55 ఏళ్లు కాంగ్రెస్ పార్టీ పరిపాలించి ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదు బిఆర్ఎస్ తోనే అభివృద్ధి యావత్ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సాధ్యమైందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి ఒక్క ఇంటికి చేరేలా చర్యలు తీసుకుంటానని ప్రజలను కోరారు మరియు గత పది సంవత్సరాలుగా చేసినటువంటి అభివృద్ధిని కాంగ్రెస్ పార్టీ సుమారు 55 ఏళ్లు పరిపాలించిన కూడా కాంగ్రెస్ పార్టీ హయాంలో అభివృద్ధి జరగలేదు గత పది సంవత్సరాలలో కెసిఆర్ చేసినటువంటి అభివృద్ధి జరిగింది కాబట్టి ప్రజలు గమనించి మూడోసారి ముచ్చటగా మళ్లీ సారీ రావాలి సర్కారీ రావాలి , అప్పుడు మన రాష్ట్ర ప్రజల భవిష్యత్తు బాగుంటుందని విద్య వైద్య అన్ని రంగాలలో అభివృద్ధి జరిగింది గమనించి ఓటర్లు మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుకు ఓటు వేసి మూడోసారి గెలిపిస్తారని అన్నారు ఈ కార్యక్రమానికి నవాబుపేట్ మండలం బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

మక్తల్ గడ్డపై కాషాయ జెండాను ఎగురవేద్దాం

-గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్..

మక్తల్ నవంబర్ 27 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ : తెలంగాణలోఈనెల 30న జరగనున్న ఎన్నికల్లో మనమందరం కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి మక్తల్ గడ్డపై కాషా జెండాను ఎగరవేద్దామని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మక్తల్ నియోజకవర్గంలోని అమరచింత పట్టణంలో బిజెపి అభ్యర్థి మాదిరెడ్డి జలంధర్ రెడ్డికి మద్దతుగా రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అధోగతి పాలయిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్రం నిధులతోనే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో బిజెపిని గెలిపిస్తే అభివృద్ధిలో నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో కోలార్ ఎంపీ మునిస్వామి, నాయకులు బి కొండయ్య, బలరాం రెడ్డి, కర్ని స్వామి, రాజశేఖర్ రెడ్డి, భాస్కర్, గంగాధర్ గౌడ్, సోమ్ శేఖర్ గౌడ్, కల్లూరి నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ కల్లబొల్లి మాటలు నమ్మొద్దు,

జడ్చర్ల ఎమ్మెల్యే అభ్యర్థి జనంపల్లి అనిరుడ్ రెడ్డి,

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల/ రాజాపూర్ మండల్బీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే యువ వికాసం" పథకం ద్వారా విద్యార్థులకు 5,00,000/- విద్యా భరోసా కార్డు. ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఇస్తుంది. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జనంపల్లి అనిరుధ్ రెడ్డి , 2023 ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రాజాపూర్ మండలంలోని మల్లెపల్లి గ్రామంలో పర్యటించిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జనంపల్లి అనిరుధ్ రెడ్డి హస్తం గుర్తుకే మన ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారని రాజాపూర్ మండలం వివిధ గ్రామాలకు సందర్శించి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు పది ఏళ్లుగా కెసిఆర్ ప్రభుత్వం పరిపాలించి పల్లెలు అభివృద్ధి చెందలేదని అన్నారు పేద ప్రజల కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలను లీడర్ల కే తప్ప ప్రజలకి అందలేదని అన్నారు 2003 కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని తెలిపారు ప్రజలందరూ 30 తేదీన హస్తం గుర్తుకు ఓటు వేసి అధిక మెజారితో గెలిపిస్తారని కోరారు కార్యక్రమానికి మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

భారత చైతన్య యువజన పార్టీతో యువతకు న్యాయం

రాయపర్తి: భారత చైతన్య పార్టీతో యువతకు న్యాయం జరుగుతుందని ఆ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఏలిశాల రాజేష్ అన్నారు. రాయపర్తి మండల కేంద్రంలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే, రైతును రాజును చేయాలంటే భారత చైతన్య యువజన పార్టీకి ఓటు వేయాలని కోరారు. వీళ్ల తరబడి పాలించిన ఏ పార్టీ నాయకులు అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. తనను గెలిపిస్తే అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో భారత చైతన్య యువజన పార్టీ వరంగల్ జిల్లా నాయకులు బచ్చలి స్వామి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

హామీ పత్రం ప్రజల ముందుకు.....

నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ పత్రాన్ని సమర్పించిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నారాయణరావు పటేల్

ముధోల్ నియోజకవర్గం వాయిస్ టుడే ప్రతినిధి: ముధోల్ నియోజకవర్గం లో తన పుట్టినరోజు వేడుకల సందర్భంగా బాసర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నారాయణరావు పటేల్. అనంతరం మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి సందర్భంగా బాసర సరస్వతి అమ్మవారి ఆశీర్వాదం తీసుకోవడానికి వచ్చానని అమ్మవారి సమక్షంలో నా జీవితం మొదలు ప్రజలకు సేవ కొరకు అంకితం చేస్తానని . ఈ హామీలను నెరవేర్చేందుకు పారదర్శకంగా పనిచేస్తానని ప్రతిజ్ఞ చేస్తూ అఫిడవిట్ పై సంతకం చేశారు ఈరోజు మనం బాసర సరస్వతి ఆలయం పరిస్థితిని చూస్తున్నాం నేను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో అభివృద్ధి పని తప్ప స్థానిక ఎమ్మెల్యే చేసింది ఏమీ లేదని త్రిబుల్ ఐటీని బాసరకి తీసుకురావడానికి నేను వైయస్సార్ ప్రభుత్వం తో కొట్లాడి తీసుకువచ్చానని ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి చేయలేదు నాయకుడంటే జవాబుదారితనం ఉండాలి నేను ప్రజానాయకుడిని అందరూ ఆశీర్వదించాలని కోరారు. తెలంగాణలో కాంగ్రెస్ వేవ్ కాదు సునామీ నడుస్తుంది చాలామంది సీనియర్ నాయకులు వివేక్ రాజగోపాల్ రెడ్డి విజయశాంతి వంటి ప్రముఖ నాయకులు వందల మంది బిజెపిని వదిలి కాంగ్రెస్ లో చేరుతున్నారని ప్రజలు నాకు బ్రహ్మరథం పట్టారు నా కార్యకర్తలే నా కుటుంబం నేను ప్రజల కోసం మళ్లీ వస్తుననాని అందరూ ఆశీర్వదించి ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపించాలని కోరారు.

కొండా సురేఖకు ముస్లిం మత పెద్దల మద్దతు

వాయిస్ టుడే వరంగల్ జిల్లా బ్యూరో : వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని అభ్నుస్ ఫంక్షన్ హాల్ లో ముస్లిం మైనార్టీ నాయకులు తెలంగాణలో జరుగుతున్న రాష్ట్ర శాసనసభ ఎన్నికల సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి మైనార్టీ లందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొండా సురేఖ ని బలపరుస్తూ 30-11-2023 రోజున బ్యాలెట్ బాక్స్ లోని రెండవ నెంబర్ పై ఓటు వేసి కొండ సురేఖని అఖండ మెజారిటీతో గెలిపించడానికి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు నాయకులు కొండా సురేఖ కి సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా మైనార్టీ చైర్మన్ రాజ్యసభ మెంబర్ ఇమ్రాన్ ప్రతాప్ గరి, కర్ణాటక ఎమ్మెల్సీ జాఫర్ ఖాన్, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ దాల్వి, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు, కరీమాబాద్ దర్గా పీఠాధిపతి ఉబేద్ బాబా కాజీపేట దర్గా పీఠాధిపతి కుసుర్పాషా మరియు బషీర్ సెట్, సయ్యద్ వస్సిం, మహమ్మద్ అయుబ్, తాహేర్ తదితరులు, ముస్లిం మత పెద్దలు, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు బారి సంఖ్యలో పాల్గొన్నారు...

మోడీని దించితేనే దేశానికి భవిష్యత్తు

మన మనందరిపైనే ఆ బాధ్యత
వ్యాపారంగా మారిన రాజకీయం
చట్టసభల్లో ఎర్రజెండా అవసరం
రంగన్న గెలుపు అనివార్యం
మిర్యాలగూడ రోడ్ షోలో సీతారాం ఏచూరి

వాయిస్ టుడే: మిర్యాలగూడ ప్రతినిధి: మధు

ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని ధ్వంసం చేసి దేశాన్ని సర్వనాశనం చేసేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని మోడీని గద్దె దించితేనే దేశానికి భవిష్యత్తు ఉందని సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారా ఏచూరి అన్నారు. సోమవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడలో వేములపల్లి నుండి వాడపల్లి వరకు వేలాది వాహనాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని హనుమాన్ పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి రాజీవ్ చౌక్ వరకు వేలాది మందితో రోడ్ షో చేశారు. అనంతరం రాజీవ్ చౌక్ వద్ద జరిగిన కార్నర్ మీటింగ్లో ఆయన మాట్లాడారు. దేశ సంపదలను కార్పోరేట్ శక్తులకు అప్పనంగా మోడీ అప్పచెబుతున్నాడని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం పేదల పక్షాన కాకుండా కార్పొరేట్ల కోసమే పనిచేస్తుందని విమర్శించారు. దేశంలో ధరలు విపరీతంగా పెరిగిపోయి సామాన్య ప్రజలు అల్లాడిపోతున్నారని, కొనుగోలు శక్తి రోజుకు పడిపోతుందని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని, పౌర హక్కులను రద్దు చేసి తమ సొంత ఏజెండాను ప్రజలపై రుద్దేందుకు చూస్తుందని ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు. దీనికోసం ప్రజలందరూ ఏకమై భవిష్యత్తులో బలమైన పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. పేదలకు ఆహార భద్రత అందకుండా పాలకులు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఎన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి ఎర్రజెండా తోనే సాధ్యమవుతుందని తెలిపారు. ప్రజాస్వామ్యం కాపాడడంలో ఎన్నికలు ఎంతో కీలకంగా ఉన్నాయని ఎర్రజెండా నాయకులను గెలిపించి చట్టసభలకు పంపిస్తే ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయని చెప్పారు. నేడు పాలకులు రాజకీయాన్ని వ్యాపారంగా మార్చారని డబ్బు ఉన్న వారే పోటీ చేసే పరిస్థితి ఏర్పడిందని ధ్వజమెత్తారు పదవుల కోసం పార్టీల ఫిరాయింపులు చేస్తున్నారని, అలాంటి వారిని ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పాలని కోరారు. బిజెపికి వ్యతిరేకంగా ఇండియా తమ పార్టీ ఉందని తెలంగాణలో కాంగ్రెస్లో పొత్తు కుదరకపోవడం కాంగ్రెస్సే కారణమని చెప్పారు. అనివార్య పరిస్థితిలో సిపిఎం ఒంటరిగా పోటీ చేయాల్సి వచ్చిందని సిపిఎం 19 చోట్ల పోటీ చేస్తుందని చెప్పారు సిపిఎం అభ్యర్థులను గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు. పేద ప్రజల పక్షాన ప్రజల గొంతుకుగా రంగన్న ఉన్నారని రంగన్ను గెలిపించాల్సిన అవసరం ప్రజలపై ఉందన్నారు. సిపిఎం అభ్యర్థులను గెలిపించి చట్టసభలకు పంపిస్తే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. మీకోసం రంగన్న ను గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు తీగల సాగర్, శ్రీ రామ్ నాయక్, రమ, ఎంవి రమణ, నారి ఐలయ్య, డబ్బికార్ మల్లేష్, జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్ డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, భవాండ్ల పాండు, నూకల జగదీష్ చంద్ర, పరశురాములు, రాగిరెడ్డి మంగారెడ్డి, వరలక్ష్మి, శశిధర్ రెడ్డి, వినోద్ నాయక్, తిరుపతి రామ్మూర్తి, అయినంపూడి సాంబ శివ రావు, బంధనకంటి ద్రోణచారీ, ఆయూబ్ ,ఎండి అంజాద్, రొంది శ్రీనివాస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పత్రికా ప్రకటన

పోలీస్ కమీషనర్ కార్యాలయం, నిజామాబాద్ : తెలంగాణ రాష్ట్ర శాసనసభ- 2023 సార్వత్రిక ఎన్నికల నేపద్యంలో నిజామాబాద్ లో తేది:30-11-2023 (గురువారం)న నిజామాబాద్ జిల్లా పరిధిలో ఎన్నికలు జరుగనున్నాయి. ఇందులో భాగంగా నిజామాబాద్ లో మొత్తం 6 నియోజకవర్గాలు నిజామాబాద్ అర్బన్ ,నిజామాబాద్ రూరల్, బాల్కొండ, ఆర్మూర్, బోధన్ మరియు బాన్సువాడ నియోజకవర్గంలోని 6 మండలాల్లో జరిగే ఎన్నికలు 759 పోలింగ్ లొకేషన్లు, మొత్తం పోలింగ్ బూతులు 1423 ఏర్పాటు చేయనైనది. శాంతి యుత వాతవారణంలో ఎన్నికలు నిర్వహించడానికి 3500 మంది పోలీసు సిబ్బంది, 1200 మంది కేంద్ర బలగాలు ఏర్పాటు చేయడం జరిగింది. 250 పెట్రోలింగ్ పార్టీలు, క్విక్ రియాక్షన్ టీమ్స్ (%ూ=%), స్ట్రయికింగ్ ఫోర్స్ మరియు స్పెషల్ స్ట్రయికింగ్ టీమ్స్ ను ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలు చేయడానికి ఏర్పాట్లు చేయడం జరిగింది. పోలీస్ సిబ్బంది అందరూ తేది: 28-11-2023 నాడు మధ్యాహ్నం 2 గంటల నుండి తరలించడం (డిప్లయ్) చేయడం జరుగుతుంది.

ఈ ఎన్నికల భద్రతా దృష్ట్యా ఎన్నికలు సజావుగా సాగటానికి ఈ దిగువ తెలిపిన నిబంధనలు పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేయనైనది.

తేది : 28-11-2023 (మంగళవారం) సాయంత్రం 5 గంటల నుండి తేది: 04-12-2023 (సోమవారం) ఉదయం 6 గంటల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. ఈ సమయంలో 5 మంది కంటే ఎక్కువ వ్యక్తులతో ఉండడం నిషేదం గలదు.

కాబట్టి పోలీంగుకు 48 గంటల ముందు నుండే ప్రతీ ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించాలని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సమావేశాలు, ఇంటింటా ప్రచారం లాంటివి చేయవద్దు. వేరే నియోజక వర్గం నుండి ప్రచారానికి వచ్చిన వాళ్లు స్థానికంగా ఏవ్వరూ ఉండకూడదు. లాడ్జ్ లు, గెస్ట్ హౌస్ లు, హోటళ్లలో బస చేస్తున్న ఇతర ప్రాంతాల వారు మరియు రాజకీయ పార్టీ ల వారు తేది : 28-11-2023 సాయంత్రం 5 గంటల లోపు ఖాళీ చేసి వెళ్లిపోవాలని, లాడ్జీలలో బస చేయడానికి ఎవ్వరయిన హస్పటల్ గురించి మరి ఏ ఇతర వ్యక్తిగత కారణాలతో వచ్చినట్లయితే వారు పూర్తి వివరాలు, గుర్తింపు కార్డులు పరిశీలించిన తర్వాత అనుమతించాలి. వారు వచ్చిన సమయం, వెళ్లిన సమయం పూర్తి వివరాలు రిజిస్టర్ లో నమోదు చేయాలి, లాడ్జీకి రాజకీయ పార్టీల వ్యక్తులు, అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటు హక్కు లేని వ్యక్తులు బస చేయడానికి వస్తే వారిని అనుమతించవద్దు, వారి గురించి సంబంధిత పోలీసులకు తెలియజేయాలి.

మద్యం దుకాణం యాజమానులు టోకెన్ విధానంలో పెద్ద ఎత్తున రాజకీయ పార్టీలకు / వ్యక్తు లకు మద్యం అమ్మితే వారిపై ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. తేది: 30-11-2023 నాడు ఓట్లు వేసే రోజు ఓటర్లను ప్రభావితం చేయడానికి రాజకీయ పార్టీ బ్యానర్లు లేదా లోగోలతో షామియానా, పండల్ ,ఖన్నాత్ మొదలైన నిర్మాణాలను ఏర్పాటు చేయకూడదు. ప్రజల యొక్క ఓట్లు పొందడానికై ఎవరైనా లేదా ఏ రాజకీయ పార్టీలు అయినా ఎలాంటి మైక్ లు / పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ను ఉపయోగించి ప్రచారం చేయడం మరియు సమూహముగా ఉన్నట్లయితే వారిపై చర్యలు తీసుకోవడం జరుగును. పోలింగ్ జరిగే రోజు పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ఎన్నికల నిర్వహణకు అంతరాయం కలిగించే ఏదైనా మండే పదార్థాం ఉదాహరణకు టపాకాయలు లేదా ఇతర పదార్థాలను తీసుకెళ్లరాదు. పోలీంగ్ స్టేషన్ సమీపంలో 100 మీటర్ల పరిధిలో ఉన్న ఇండ్ల యాజమానులు బయటి వ్యక్తులను ఎవ్వరిని అనుమతించకూడదు. అలాగే పోలీంగ్ స్టేషన్ సమీపంలో 100 మీటర్ల పరిధిలో ఉన్న రాజకీయ పార్టీలకు చెందిన వారి ఇండ్ల యాజమానులకు కూడా ఈ నిబంధనలు వర్తిస్తాయి. ఓటర్లను ఎవ్వరు కూడా ప్రలోభపెట్టకూడదు, బయబ్రాంతులకు గురిచేయవద్దు. ప్రామిస్ (ఒట్టు) చేయించరాదు. ఎవ్వరయిన పై విధంగా చేసినట్లయితే వారిపై చర్యలు తీసుకోబడును.

ఓటింగ్ నేపద్యంలో తేది: 28-11-2023 సాయంత్రం 5 గంటల నుండి తేది:30-11-2023 వరకు, మరియు తేది : 3-12-2023 కౌంటింగ్ రోజు కూడా వైన్స్ షాపులు, కల్లు దుకాణాలు మూసి వేయాలి. ఏ రాజకీయ పార్టీ వారు / ఏ వ్యక్తులు కూడా ఓటర్లను ఓటింగ్ కేంద్రాలకు వాహనాలలో తరలించరాదు, ట్రాన్స్ పోర్ట్ చేయరాదు.

తేది: 28-11-2023 సాయంత్రం 5 గంటల నుండి తేది: 04-12-2023 ఉదయం 6 గంటల వరకు ప్రతీ ఒక్కరు తూచ తప్పకుండా ఎన్నికల నిబంధనలు పాటించగలరు.

కావున ఎన్నికలప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున, పై నిబంధనలను ఏ పార్టీవారయిన, ఏ వ్యక్తులయిన ఎవ్వరయిన ఉల్లంఘించిన ఎన్నికల ప్రవర్తన నియమావళి చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది.